# ప్రజల మాట ప్రగతి బాట

## సికింద్రాబాద్ నియోజకవర్గం



### పద్మారావు ఎన్నికల సిత్రాలు



దివ్యాంగుడితో మాట్లాడుతున్న పద్మారావు, చిత్రంలో డిప్యూటీ మేయర్



పెద్దాయన మన గుర్తు మరువద్దు: వృద్ధుడితో ఆప్యాయంగా కరచాలనం చేస్తున్న పద్మారావు



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పంపిణీ చేస్తున్న నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్‌గౌడ్

## లాలాపేటలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పద్మారావు, చిత్రంలో డిప్యూటీ మేయర్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 16: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తార్నాక డివిజన్ లాలాపేటలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ గురువారం ప్రారంభించారు. నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డితో కలిసి కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తల నిరంతర శ్రమతో తాము అద్భుత విజయం సాధించనున్నామని చెప్పారు.

- సీతాఫల్‌మండిలో ప్రభుత్వ కుట్టి వెల్లోడీ ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచి, కొత్త భవనాల నిర్మాణానికి రూ.11.75 కోట్ల నిధులతో పనులు ప్రారంభించామని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలోని రవీంద్రనగర్, చింతబావి, దూద్‌బావి, ఇందిరానగర్, తార్నాక, అంబర్‌నగర్ ప్రాంతాల్లో బస్తీ దవాఖానాలను నెలకొల్పామని అన్నారు.
- లాలాపేట, అడ్డగుట్ట ప్రాంతాల్లో రూ.41 కోట్ల ఖర్చుతో రెండు ఆసుపత్రులకు కొత్త భవనాలను నిర్మించే పనులు ప్రారంభించామని వివరించారు.
- లాలాపేట, అడ్డగుట్టల్లో ఫంక్షన్ హాళ్లు పనులు చురుకుగా సాగుతున్నాయని, లాలాపేటలో స్విమ్మింగ్ పూల్‌ను నిర్మించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు.

### గెలవాలంటే..నడవాల్సిందే..!



బౌద్ధనగర్ డివిజన్‌లో సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర చేస్తున్న పద్మారావు

### మ్యానిఫెస్టో చూసి ఓటేయండి



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తూ ఓటేయాలని కోరుతున్న పద్మారావు, చిత్రంలో డిప్యూటీ మేయర్

# అభివృద్ధి చేశాం..ప్రజలే ఆలోచించాలి

ప్రచారయాత్రలో పద్మారావుగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 16: లష్కర్‌లో తమ విజయం ఖాయమని, హ్యాట్రిక్ సాధించనున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. కాలనీలు, బస్తీలనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను సరిసమానంగా అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్‌లో పద్మారావు విస్తృతంగా పర్యటించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కంది శైలజతో కలిసి డివిజన్‌లోని లలితానగర్, బ్యాంక్‌కాలనీ, అంబర్‌నగర్, బౌద్ధనగర్, రాఘవేంద్రనగర్ ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో స్థానికులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడకుండా రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేశామని చెప్పారు. అన్ని మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టామని వివరించారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాసూరి సునీత, లింగాని ప్రసన్నలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కంది నారాయణ, గంగాపురం ఆంజనేయులుగౌడ్, శ్రీకాంత్, రాజేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



కారుగుర్తుకు ఓటేయాలని స్థానికులకు చూపుతున్న పద్మారావు

### వ్యాపారం ఎలా నడుస్తోందమ్మ



బ్యాంకుకాలనీలోని కిరాణా దుకాణంలో వ్యాపారులతో మాట్లాడుతున్న పద్మారావు

### అవ్వా.. నీకు అండగా బీఆర్ఎస్



ప్రచారంలో భాగంగా వృద్ధురాలికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పద్మారావు



మీరు గెలవాల్సిందే..! పద్మారావుకు బొట్టు పెడుతున్న మహిళ



చెల్లెమ్మ .. గుర్తుంచుకో: మహిళకు నమస్కరిస్తున్న పద్మారావు. చిత్రంలో డిప్యూటీ మేయర్



అయ్యప్ప స్వాములతో పద్మారావు